# అన్నదాతకు అండగా తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్



**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** మహానాడు సభలో అన్నదాతకు అండగా తీర్మానాన్ని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే నందమూరి తారకరామారావు అని, ఎన్టీఆర్ అంటేనే రైతు ఆత్మ గౌరవానికి ప్రతీక అని చెప్పారు. అందుకే టిడిపి జెండా మీద మన గుర్తు నాగలి అని ఉంటుందన్నారు. నాగలి మన జెండాలో ఉండడం రైతు ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. తరాల తరబడి నిర్లక్ష్యానికి గురైన సాగునీటి, వ్యవసాయ రంగానికి జీవం పోసింది కూడా తెలుగుదేశం పార్టీయేనన్నారు. నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేశారన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతులకు భూమి, నీరు, విత్తనం, పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధరలు కావాలని వాటిని సరైన సమయంలో అందజేస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక తొలిసారిగా ముఖ్యమంత్రి అయిన ఎన్టీఆర్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. నెల్లూరు, రాయలసీమ, కరువు ప్రాంతాలకు నీరు తరలించే విధంగా హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగు గంగా ప్రాజెక్టులకు నాంది పలికిన అపర భగీరథుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని చెప్పారు. రాయల సీమ ప్రాంతాల్లో కరువు పోయే విధంగా అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు వల్ల రాయలసీమలో లక్షలాది ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించేవిధంగా చేసిన ఘనత మన తెలుగుదేశం ప్రభుత్వానిదన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా మద్రాసు నగరానికి తాగునీరు అందిస్తున్న ఘనత కూడా మనదేనన్నారు. తెలుగు గంగా ప్రాజెక్టు నిర్మాణానికి ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంజీఆర్‌లను ఆహ్వానించి భూమి పూజ చేయించిన ఘనత మన తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తినే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా కొనసాగిస్తున్నారన్నారు. అదేవిధంగా తెలంగాణాలో ఎన్నో ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన ఘనత చంద్రబాబునాయుడిదన్నారు. హైదరాబాదు నగరానికి కృష్ణా జలాలను అందించిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుదన్నారు. రాష్ట్రం విడిపోయాక 2014లో నదుల అనుసంధానం చేసి సాగునీటిని అందిస్తున్న ఘనత మన తెలుగుదేశం పార్టీదేనన్నారు. పట్టిసీమ లిప్టు ఇరిగేషన్ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతంలో 12లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కృష్ణానదిని గోదావరికి అనుసంధానం చేసిన చరిత్ర చంద్రబాబు నాయుడిదేనన్నారు. దీని ద్వారా రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతు ందన్నారు. అనంతపురంలో హార్టికల్చర్‌లో రైతాంగం విజయాలు సాధిస్తున్నారంటే అందుకు కారణం మన నాయకుడు చంద్రబాబునాయుడన్నారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళలో రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టించిం దన్నారు. పాలనను పడుకోబెట్టిందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా వెనుకబాటు తనానికి గురైందన్నారు. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక రైతు ఆత్మహత్యలో మన రాష్ట్రం రెండో స్థానంలో ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలి

### ధరణికోటలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

**అమరావతి,మే28,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ధరణికోట విఘ్నేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ డిజిటల్ మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ, మహానాడు కార్యక్రమాలను ప్రజలు సౌకర్యవంతంగా వీక్షించేలా స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ చేసిన ఏర్పాట్లు అభినందనీయమని కొనియాడారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో మహానాడు పట్ల విశేష ఉత్సాహం కనిపించిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కృషి అభినందనీయం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజల ఆశయాలకు మరింత బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం కట్టుబాటుతో పనిచేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు వేదికగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చేసిన ప్రతిపాదనలు మహిళా సాధికారత పట్ల పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకపోయినా మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.



మహిళా శక్తిని ప్రోత్సహిస్తూ సామాజిక సమానత్వం దిశగా తెలుగుదేశం పార్టీ తీసుకుంటున్న చర్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను నిర్దేశిస్తాయని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్యంగా "సూపర్ సిక్స్" కార్యక్రమాల అమలు తీరు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పిలుపునిచ్చారు.

# సినీ,రాజకీయ రంగాల్లో తిరుగులేని నాయకుడు ఎన్టీఆర్

### -పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి బొర్రు రామారావు

**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** సినీ, రాజకీయ రంగాల్లో తిరుగులేని నాయకుడుగా ఎదిగిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని పార్లమెంట్ రైతు విభాగం ప్రధానకార్యదర్శి



బొర్రు రామారావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఐలాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొర్రు రామారావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరారావు ప్రవేశపట్టిన ప్రతి సంస్కరణ పేదవాడి ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగానికి ఎంతో మేలు చేశాయన్నారు. పార్టీ ఆవిర్భావం చెందాక అతి తక్కువ వ్యవధిలో పార్టీని అధికారంలోకి తెచ్చి ముఖ్యమంత్రిగా పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ చేసిన సేవలను తెలుగు రాష్ట్రాలు మరవలేవన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి అవసరమైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన ఘనుడు స్వర్గీయ ఎన్టీఆరేనన్నారు. రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. మనం రాజకీయాల గురించి చెప్పుకోవాల్సి వస్తే ఎన్టీఆర్‌కు ముందు తర్వాత అని చెప్పుకోవచ్చున్నారు. రాజకీయ రంగంలో విశేషమైన మార్పులు తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ విధంగా చెప్పుకొంటూ పోతే ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, షేక్ బాజిసాహెబ్, చలమశెట్టి సీతారామయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల పాలిటి పెన్నిధి అన్న ఎన్టీఆర్



**గుంటూరు విద్య మే 28 ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయములో జరిగిన వర్చువల్ మహానాడు కార్యక్రమములో, ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి,ఎన్టీఆర్ ఐలాండ్ (ఆర్టీసీ బస్ స్టాండ్ సెంటర్)లోని విగ్రహానికి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజా మాష్టారు, పరిశీలకులు ,శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్,12 క్లస్టర్ల ఇంచార్జిలు, డివిజన్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి,ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాసరి రాజా మాష్టారు ఎన్టీఆర్ ఔనత్యాన్ని, నాయకత్వ పటిమను,పేదవాడికి కుడూ,గూడు,గుడ్డ అందజేయడమే ఎజండాగా,ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఖ్యాతిని పెంపొదింప జేచే విధంగా సుపరిపాలన అందించిన విషయం మాట్లాడారు.కులమతాలకు అతీతంగా అనేకమందిని ఉన్నత విలువలు కలిగిన నాయకులుగా సమాజానికి అందించిన ఘనత ఎన్టీఆర్ దే అని కొనియాడారు.తూర్పునియోజక వర్గంలో ఎన్టీఆర్ ని ఆదర్శంగా తీసుకుని ఎమ్మెల్యే నసీర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడానికికృషిచేస్తున్నారన్నారు.చంద్రబాబు,లోకేష్ బాబు ఆలోచన లకు అనుగుణంగా పార్టీని పటిష్టం చేస్తున్నామని రాజా మాష్టారు అన్నారు.పరిశీలకులు శతవాహనా కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్ లోకేష్‌లో ఎన్టీఆర్‌ని చూస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో జాగర్లమూడి అన్వర్,పిచ్చి రెడ్డి మల్లెంపూడి,జమీర్,చల్లాప్రసాద్,సతీష్ ,కొనగళ్ళ సత్యం,యల్లవుల అశోక్,బిసి సెల్ శ్రీనివాస్,మొవ్వా శైలజా,వజ్జా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర బీసీ కులగణన పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**గుంటూరు విద్య, మే 28, ప్రభాతవార్త :** 2027 వ సంవత్సరం లో నిర్వహించే సమగ్ర జనగణన లో ఓబీసీ కులగణన వివరాలు శాస్త్రీయ బద్దంగా గెజెట్ నోటిఫై అయిన తరువాత మాత్రమే ఏపీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం కు డెడికేటెడ్ కమిషన్



మధ్యంతర నివేదిక ద్వారా సిఫార్సు చేయాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఏపీ డెడికేటెడ్ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.నేడు బీసీ డెడికేటెడ్ చైర్మన్ కార్యాలయం లో చైర్మన్ ను వరప్రసాద్ యాదవ్ నాయకత్వంలో ఓబీసీ సంక్షేమ సంఘం బృందం కలిసి సుమారు అరగంట పైగా భేటీఅయ్యారు.ఏపీ రాష్ట్రంలో 25 ఉన్న బీసీ విద్యా, ఉపాధి రిజర్వేషన్ లు 44 కు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కు కమిషన్ సిఫార్సు చేయాలని చైర్మన్ కు వరప్రసాద్ యాదవ్ కోరారు.ఏపీ బీసీ జాబితాలో ఉన్న ఎస్ ఎన్ టీ,డి ఎన్ టీ కులాలను గుర్తించి నందున ఆయా కులాలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలని ఈ దిశగా కమిషన్ తగు సిఫారసులను చేయాలని కోరారు. రాష్ట్ర కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ను కలిసిన వారిలో అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సుజాన్ సింగ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు యు పేరయ్య, కళ్యాణ్,ఓబీసీ మహిళాసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి , వి.విజయబాబూ రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహా రావు, సుధాకర్, ఓబీసీ ఉద్యోగ సంఘం నాయకులు కోటేశ్వర రావు, నిర్మల్ సింగ్ పాల్గొన్నారు

# అమరజీవి ఆశయ సాధనకు కృషి చేయాలి

### -ఏపి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి బాపనపల్లి

**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ




కార్యదర్శి బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు అన్నారు. పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన బాపనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు మాట్లాడుతూ అమరజీవి సూచించిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణలో తన ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడని చెప్పారు. అలాంటి మహనీయుని పేరు మీద చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. చలివేంద్రాన్ని ప్రారంభించిన మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు మాట్లాడుతూ ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సందర్భంలో బాటసారుల కోసం తాగునీటి చలివేంద్రాలు, మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం, అందులో తాను కూడా పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అవ్వారు వెంకటేశ్వరరావు, పలువురు సభ్యులు, అభిమానులు, ఆపులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ముద్దుబిడ్డకు మెజిస్ట్రేట్ హోదా

### -ఏపి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి



**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ కోళ్ళపూడి కిషోర్‌కు మెజిస్ట్రేట్ హోదా లభించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి బాపనపల్లి ప్రభాకరలక్ష్మీ ప్రసాదరావు అన్నారు. స్థానిక నేతాజీనగర్‌లో కోళ్లపూడి కిషోర్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాపనపల్లి మాట్లాడుతూ మెజిస్ట్రేట్ హోదా పొందిన కోళ్ళపూడి కిషోర్ తన పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేయాలని కోరారు. కొందరికి పదవులు అలంకరణ అయితే, కొందరు పదవులకే అలంకరణగా ఉంటారని, అందులో కిషోర్ రెండవ కోవకు చెందినవారన్నారు. రానున్న కాలంలో కిషోర్ మరిన్ని పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టివిఎస్ రామకృష్ణ, ఉమామహేశ్వరరావు, వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగస్వాములు కావాలి

### -మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు



**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పిలుపు మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా నియోజకవర్గంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పారిశుద్ధ్య డ్రైవ్ జరుగుతుందని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని కోరారు. కమిషనర్ పిలుపు మేరకు ప్రతి నిత్యం ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధిలు పాల్గొని రోడ్లను శుభ్రపరుస్తున్నారు. రోడ్లు, కాలువల వెంట పేరుకుపోయిన చెత్తా చెదారాలను, ప్లాస్టిక్ క్యారీబ్యాగ్‌లు, తదితర ప్లాస్టిక్ వస్తువులను తొలగించి శుభ్రం చేస్తున్నారు. కాలువల వెంట బ్లీచింగ్, సున్నం చల్లడంతోపాటు దోమల నివారణకు దోమల మందును పిచికారి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్‌బాజిసాహెబ్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, సమాజ స్పందన ప్రతినిధి నన్నపనేని బాలకృష్ణ, గురుబాలు, మునీర్, షేక్ యాసిన్‌బాబా తదితరులున్నారు.

# దౌర్జన్యం చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలి

### -వైకాపా సమన్వయకర్తలు నాగ మోహన్‌కృష్ణ,అశోక్‌బాబు

**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని రైతులకు సంఘీభావం తెలిపేందుకు, ఆపదలో ఉన్న



రైతులను పరామర్శించేందుకు వెళ్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె , వేమూరు సమన్వయకర్తలు పీటా నాగ మోహన్‌కృష్ణ, వరికూటి అశోక్‌బాబులపై దౌర్జన్యం చేసి దుర్భాషలాడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పొన్నూరు అర్బన్ స్టేషన్‌లో ఇరువురు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఈ నెల 23వ తేదీన మామిళ్ళపల్లి గ్రామానికి వస్తున్న నేపథ్యంలో తొట్టెంపూడి గ్రామం సమీపంలో పొన్నూరు రూరల్ సిఐ పి.కృష్ణయ్య, ఎస్సై వాగాల శ్రీహరి దౌర్జన్యంగా వ్యవహరించారన్నారు. సీఐ దురుసుగా ప్రవర్తించి పోలీసు జీపులోకి నెట్టి వేశారన్నారు. మోచేతితో పొడవడం, దుర్భాషలాడడం చేశారని, బలవంతంగా చేబ్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అక్కడి నుంచి మళ్ళీ పొన్నూరు రూరల్ స్టేషన్‌కు తరలించి ఇబ్బందులకు గురి చేశారని పీటా నాగమోహన్‌కృష్ణ ఫిర్యాదులో పేర్కొన్నారు. పొన్నూరు రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద అక్రమ నిర్బంధాన్ని ప్రశ్నించిన తనపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, కొంతమంది పోలీసులు కాళ్ళు, కొంతమంది పోలీసులు చేతులు పట్టుకొని వస్తువుని పట్టుకొని పోయినట్లుగా పట్టుకుపోయి ఇబ్బందులకు గురి చేశారన్నారు. దీంతో తన చొక్కా గుండీలు కూడా చినిగిపోయాయని, తనపై దౌర్జన్యంగా ప్రవరి ంచారని వరికూటి అశోక్‌బాబు వేరుగా ఫిర్యాదు చేశారు. వీరు ఇరువురు వేర్వేరుగా తమ న్యాయవాదులతో కలిసి ఎస్పై బలగాని జగన్మోహనరావుకు ఫిర్యాదులను అందజేశారు.

# తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

### -జడీసి ఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుకే దక్కుతుందని జీడీసిఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు అన్నారు. జడీసిఎమ్మెస్ కార్యాలయంలో గురువారం జరిగిన స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. పేదలకు మూడు పూటల తిండి పెట్టాలనే ఉద్దేశంతోనే కిలో రూ.2బియ్యం ప్రవేశపెట్టి పేదల ఆకలిని తీర్చిన ఘనుడన్నారు. పేద వాడి సొంతిల్లు కలను నిజయం చేసేందుకు పేదలకు నివేశన స్థలాన్ని ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల సాదక బాధలు తెలుసుకొని వారికి ఏది అవసరమో దాన్ని అందించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆరేనన్నారు. తొలుత



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన మహానాడు పండుగ



**పొన్నూరు, మే 28, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి రోజున మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రతి ఏటా మహానాడు కార్యక్రమాని ్న మూడు రోజులపాటు నిర్వహించి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తుంది. అయితే ఈసారి రెండు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నియోజకవర్గంలో ఈ మహానాడు కార్యక్రమాన్ని తిలకించేందుకు ఎక్కడిక్కడ ప్రత్యేక వేదికలను తయారు చేసింది. ఈ వేదికల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగా స్థానిక సీతారామా పంక్షన్ హాలులో మహానాడు కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు,ఎమ్మెల్యేలు మాట్లాడిన ఉపన్యాసాలను విని ఎంతో చైతన్య వంతమయ్యారు. మహానాడు కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. మహానాడు కార్యక్రమంలో చేసిన వివిధ తీర్మానాలు రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పార్టీ సంస్థాగతంగా బలోపేతం అయ్యేందుకు ఉపయోగపడేవిధంగా ఉన్నాయని పలువురు పార్టీ శ్రేణులు చెప్పున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆకుల సాంబశివరావు, యరసాని శ్రీరామమూర్తి, అనిశెట్టి వీరబాబు, అలపర్తి చంద్రమోహన్, వెదురుపర్తి లక్ష్మణమూర్తి, పార్టీ నాయకులు బండ్లమూడి బాబూరావు, ఆరె వరప్రసాద్, శెట్టి లింగేశ్వరరావు, కత్తుల రవికిరణ్, తోట ప్రసాద్, బలరాం, ఆవుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**గుంటూరు విద్య మే 28 ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ప్రతి రంగంలో కూడా ప్రతి రంగంలో కూడా ప్రాధాన్యతను సంతరించుకుందని ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పై పట్టు సాధించాల్సి న ఆవశ్యకత పెరిగిందని స్పేస్ శాస్త్రవేత్త చందు సాంబశివరావు అన్నారు అమరావతి సెంటర్ ఫర్ ఏఐ ఎక్సెన్స్ ప్రారంభోత్సవం గుంటూరు లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్పేస్ సైంటిస్ట్ చందు సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ఏఐ సెంటర్ ను ప్రారంభించారు. చందు సాంబశివరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ కోర్సుల అధ్యయనం కొరకు రాష్ట్రాలు విడిచి కొందరు విద్యార్థులు వెళ్లి ఆర్థికపరంగా వ్యయ ప్రయాసలు కొని తెచ్చుకుంటున్నారని స్థానికంగా ఉన్న సెంటర్లలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పై తక్కువ ఖర్చుతో కోర్సు నేర్చుకోవడం ద్వారా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవచ్చని చందు సాంబశివరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి ఏఐ ఫౌండర్ గుండాల నాగరాజు, డైరెక్టర్ ఎన్. శ్రీనివాస చౌదరి, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న, పూర్తి చేసిన వారికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ లో శిక్షణ ఇస్తారు. 3 నెలలపాటు శిక్షణ ఉంటుంది. శిక్షణ పూర్తి అయిన అనంతరం క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఎలాంటి కోర్సు చేసినప్పటికీ ఏఐ లో నైపుణ్యం పొందడం ద్వారానే ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ సందర్భంగా చందు సాంబశివరావు, ఇతర అతిధులు తెలిపారు. విద్యార్థుల తోపాటు అధ్యాపక బృందానికి కూడా ఏఐలో నైపుణ్యం పెంచుకోవడం ఎంతైనా అవసరమన్నారు. గుంటూరులో అందుబాటులోకి వచ్చిన ఏఐ శిక్షణను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అవగాహనలో ఎన్టీఆర్ జయంతి

**గుంటూరు కల్చరల్,మే 28,ప్రభాతవార్త :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎలుగెత్తి చాటిన నందమూరి తారక రామారావు మరువలేని మహ నాయకుడు,సినీ,రాజకీయరంగాల్లో రాణించి అటు అభిమానులను,ఇటు పామర జనాన్ని మెప్పించిన మహాపురుషుడని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఎన్టీ రామారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న



సంస్థ సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మద్రాసీలుగా ఉండే ఆంధ్రుల్ని తెలుగువానిగా గుర్తింపు తెచ్చిన మహానాయకుడు,ధృవతార ఎన్టీఆర్ అన్నారు.4దశాబ్దాల పాటు మహానటునిగా,నాయకుడిగా ప్రతి తెలుగింట ఆత్మబంధువుగా మన్ననలందుకున్న ఎన్టీఆర్ పేదల పెన్నిదిగా ప్రజల మనిషిగా స్థానం సంపాదించుకున్నారన్నారు.

సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ జానపద చిత్రాల జగదేకవీరునిగా,పౌరాణిక చిత్రాల మహాపురుషునిగా,సాంఘీక చిత్రాల సుందరాంగునిగా తెలుగు సినీ వినీలాకాశంలో ఎన్టీఆర్ ఒక ధృవతారగా వెలుగొందారన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మురళీకృష్ణ,సింగరయ్య,అవధానుల హరి,తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# బాపట్ల జిల్లా వార్త



## మహానాడులో ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**రేపల్లె, మే 28, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు,వెల్లటూరులలో గురువారం రెండో రోజు జరిగిన మహానాడులో స్వర్గీయ ఎన్టీరామారావు జయంతి కార్యక్రమం నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కేక్ కట్ చేశారు.అమరావతి తెలుగుదేశం పార్టీ కేం ద్ర కార్యాలయం నుండి ప్రసారమైన మహానాడు కార్యక్రమాలను పార్టీ నాయకులు,కార్యకర్తలు వీక్షించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు,ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ల ప్రసంగాలను ఆసక్తిగా విన్నారు.తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కుంచే వెంకటేశ్వరరావును వేమూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు ఎస్.రాజు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,ఐలవరం గోపాల్,యడ్ల జయశీలరావు,డొక్కు శ్రీనివాసరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**రేపల్లె, మే 28, ప్రభాతవార్త:** రేపల్లె,భట్టి ప్రోలు,అద్దేపల్లి తదితర ప్రాంతాలలోని ముస్లింలు గురువారం బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.ప్రవక్త ఇబ్రహీం తన పుత్రుడైన ఇస్మాయిల్‌ను దేవుని ఆజ్ఞ మేరకు బలివ్వడానికి సిద్ధపడిన గొప్ప త్యాగాన్ని, అచంచల విశ్వాసాన్ని స్మరిస్తూ బక్రీద్‌ను జరుపుకున్నారు.ఈద్గా,మసీదులకు వెళ్ళి సామూహిక ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.పరస్పరం ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.బక్రీద్ పర్వదినం దైవభక్తి,పేదరిక నిర్మూలనకు,మానవత్వానికి,త్యాగ నిరతికి ప్రతీకగా నిలుస్తుందని ముస్లిం పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్,జహంగీర్ బేగ్,సయ్యద్

# భార్య పై కత్తితో భర్త దాడి.!

### కర్లపాలెంలో ఘోరం.. మెడపై బలమైన గాయం

### సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన బాపట్ల ఏరియా ఆసుపత్రి వైద్యులు

**కర్లపాలెం,మే28.ప్రభాతవార్త:** ఆ దంపతుల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదం చినికిచినికి గాలివానలా మారింది. క్షణికావేశంలో కన్నూమిన్నూ కానక ప్రవర్తించిన ఓ భర్త.. తన భార్య ప్రాణాల మీదికే తెచ్చాడు. నమ్మిన భార్యపైనే





కత్తితో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డాడు. ఈ ఘోర ఘటన బాపట్ల జిల్లా కర్లపాలెం మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది.

స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్లపాలెం మండల కేంద్రంలో నివాసముంటున్న దంపతుల మధ్య గురువారం తీవ్రమైన ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త, ఇంట్లోని కత్తిని తీసుకొని భార్యపై దాడి చేశాడు. ఈ దాడిలో ఆమె మెడ భాగంలో బలమైన కత్తిపోటు పడటంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. గమనించిన బంధువులు, స్థానికులు తీవ్ర రక్తపు మడుగులో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం వెంటనే బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు.

**అపవాదును పటాపంచలు చేసిన వైద్యులు!**

సాధారణంగా చిన్న గాయమైనా సరే, బాపట్ల ఏరియా వైద్యశాల సిబ్బంది మెరుగైన చికిత్స కోసం గుంటూరుకు రిఫర్ చేస్తారనే అపవాదు స్థానికంగా ఉంది. అయితే, ఈసారి అక్కడి వైద్యులు ఆ అపవాదును పూర్తిగా పటాపంచలు చేశారు. బాధితురాలి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నప్పటికీ, ఏమాత్రం సమయం వృధా చేయకుండా ఆమెకు అత్యవసర వైద్య సహాయాన్ని అందించారు. వైద్యులు అత్యంత ప్రతిభావంతంగా శస్త్రచికిత్స అందించి, ఆమె మెడ భాగానికి సుమారు 15కు పైగా కుట్లు వేసి రక్తస్రావాన్ని అరికట్టారు. సకాలంలో మెరుగైన వైద్యం అందడంతో సదరు మహిళకు ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం ఆమెను ఐసీయూ లో ఉంచి వైద్యులు నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. అత్యంత క్లిష్ట సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి, ప్రాణాలు కాపాడిన ఏరియా వైద్యశాల వైద్య బృందానికి బాధితురాలి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రంగంలోకి దిగిన పోలీసులు..

ఈ ఘోర ఘటనపై కర్లపాలెం ఇన్‌ఛార్జ్ ఎస్ఐ శివకుమార్ రంగంలోకి దిగారు. బాధితురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. దీనిలో భాగంగా ఎస్ఐ శివకుమార్ తొలుత బంధువుల వద్దకు వెళ్లి సంఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలి వివరాలను, ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు.

# రేపల్లె పురపాలక సంఘం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

### కమిషనర్ కాకర్ల సాంబశివరావు

- -వార్డుల విస్తరణలో 7 అభ్యంతరాలు
- -95 శాతం పన్నుల వసూళ్ళు
- -బహిరంగ ప్రదేశాలలో మాంస విక్రయాలపై చర్యలు
- -ప్రతిష్టాత్మకంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్
- -రూ.కోటి 20 లక్షలతో పూర్తయిన పండ్ల మార్కెట్ దుకాణాల నిర్మాణం

రేపల్లె, మే 28, ప్రభాతవార్త:రేపల్లె పురపాలక సంఘంలో 36 వార్డుల విస్తరణలో భాగంగా ప్రజల నుంచి 7 అభ్యంతరాల అర్జీలు అందాయని మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు తెలిపారు.గురువారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తమకు అందిన అభ్యంతరాలకు సంబంధించిన అర్జీలను బాపట్ల జిల్లా కలెక్టర్‌కు పంపుతున్నట్లు చెప్పారు.18వ వార్డు ఎస్టీ కాలనీలోని కొందరి ఓట్లు వేరే వార్డు పరిధిలోకి వెళ్ళినందున ఒకే వార్డులో అందరి ఓట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారని కమిషనర్ సాంబశివరావు వెల్లడించారు.ఓల్డుటౌన్‌లోని 28వ వార్డులో యాదవులలోని కొందరి ఓట్లు వేరే వార్డు పరిధిలోకి వెళ్ళినందున 28 వార్డులోనే ఉండేలా అధికారులు నిర్ణయం తీసుకోవాలని అర్జీ అందజేసినట్లు చెప్పారు.10వ వార్డులో 3 అభ్యంతరాలు అందాయన్నారు.ప్రధాన రహదారులు, విస్తరించిన రహదారి ప్రాంతాలలో నివసించే ప్రజల ఇళ్ళు వేరే వార్డుల పరిధిలోకి వెళ్ళినందున మార్పు చేసి 10వ వార్డులోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు అర్జీ అందజేశారని వివరించారు.



రేపల్లె పట్టణంలో 38 వేల మంది ఓటర్లు ఉన్నారన్నారు.రేపల్లె పురపాలక సంఘంలో 50 వేల 866 మంది ప్రజలు నివసిస్తున్నందున మున్సిపల్ వార్డుల సంఖ్యను పెంచే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్,మౌలిక వసతుల కల్పన,స్పందన తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వీధులను,రహదారులను శుభ్రంగా ఉంచడం,మురుగునీటి కాల్వలను పరిశుభ్రంగా ఉంచడం,ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపరచడం,ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడం,వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాలను అభివృద్ధి చేయడం వంటి చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని ఆయన తెలిపారు.నెల రోజుల ప్రణాళిక ప్రకారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రోజుకు రెండు వార్డులలో నిర్వహిస్తున్నామని చెప్పారు.మొదటి వారం స్వీపింగ్,రెండో వారం డ్రెయిన్ల సమస్యల పరిష్కారం,3వ వారం పూర్తిస్థాయిలో చెత్త తొలగింపు,4వ వారం కమ్యూనిటీ,పబ్లిక్ టాయిలెట్స్ శు భ్రం చేసే విధంగా షెడ్యూల్ నిర్ణయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.రేపల్లె పురపాలక సంఘంలో పన్నులకు సంబంధించి రూ.6 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా 95 శాతం వసూలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ సూచన ప్రకారం జీతాలు,శానిటేషన్ వంటి అత్యవసర ఖర్చులకు వినియోగిస్తున్నట్లు చెప్పారు.పెదకూరగాయల మార్కెట్‌లో కబేళా కార్యకలాపాలకు సంబంధించి 33 దుకాణాలను నిర్మించినప్పటికీ నిరుపయోగంగా ఉన్నందున సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టణంలో బహిరంగంగా నిర్వహిస్తున్న మాంస విక్రయ దుకాణదారులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.ఎవరైనా సరే కబేళాలోని దుకాణాలలో మాత్రమే మాంస విక్రయాలు కొనసాగించాల్సి ఉంటుందన్నారు.ఈ షాపులకు వేలం పాట నిర్వహిస్తామని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.పండ్ల మార్కెట్ దుకాణాల సముదాయ నిర్మాణానికి సంబంధించి అగ్రికల్చర్ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూ.80 లక్షలు ఖర్చు చేయగా రేపల్లె పురపాలక సంఘం రూ.40 లక్షలు ఖర్చు చేసిందని చెప్పారు.త్వరలో 28 షాపుల సముదాయాన్ని రేపల్లె శాసనసభ్యుడు,రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభిస్తారని కాకర్ల సాంబశివరావు తెలిపారు.మున్సిపల్ కౌన్సిలర్ల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని పురపాలక సంఘానికి ఆదాయం పెరుగుతుందనే ఆలోచనతో మార్కెటింగ్ శాఖ ఆధీనంలోని పండ్ల మార్కెట్ దుకాణాలను మున్సిపల్ శాఖ పరిధిలోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరిగే విధంగా పనిచేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు వివరించారు.

# బాపట్లలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**బాపట్ల.మే28. ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగువారి గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు కొనియాడారు. ఎన్టీఆర్ 103వ జయంతిని పురస్కరించుకుని బాపట్లలోని గడియార స్తంభం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరినీ ఒకే తాటిపైకి తెచ్చి, తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. గడప గడపకూ రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహానాయకుడు ఆయనేనని గుర్తుచేశారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం నుంచి మరెన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని, నాటి తాలూకా వ్యవస్థ స్థానంలో ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు మండల వ్యవస్థను తీసుకువచ్చిన దార్శనికుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి ఆంధ్రయ. గొల్లపల్లి



శ్రీనివాసరావు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం : యేమినేని శేషగిరిరావు

రేపల్లె, మే 28, ప్రభాతవార్త:దివంగత ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ స్థాపించిన నందమూరి తారకరామారావు సేవలు చిరస్మరణీయమని పెరవలి నీటి సంఘాల అధ్యక్షుడు యేమినేని శేషగిరిరావు అన్నారు.గురువారం



వేమూరు నియోజకవర్గంలోని పెరవలిలో రెండో రోజు జరిగిన మహానాడు సందర్భంగా ఎన్టీఆర్ జయంతి వైభవంగా నిర్వహించారు.కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీరంగంలో రాణించిన రామారావు రాజకీయాలలోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి అధికారాన్ని చేపట్టి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు.ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏటా మహానాడు కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొనసాగిస్తుండటం అభినందనీయమని శేషగిరిరావు అన్నారు.కూటమి పాలనలో ప్రజలు ఆశించిన అభివృద్ధి నెరవేరుతున్నదని ఆయన తెలిపారు.ప్రత్యక్ష ప్రసారం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మంత్రి లోకేష్ తదితరుల ప్రసంగాలు విన్నారు.మహానాడులో ప్రవేశపెట్టిన తీర్మానాలను ఆలకించారు.ఈ కార్యక్రమంలో యేమినేని సీతారాం, క్లస్టర్ ఇంచార్జ్ దాది లక్ష్మణరావు,ప్రసాదం రామయ్య,వుక్కుర్తి నాగయ్య,మేరా వర్ధిని,పెనమర్రు పసి,బలిజేపల్లి సుధాకర్,దాసరి శ్రీనివాసరావు,యార్లగడ్డ శ్రీనివాసరావు,దాసరి సాంబశివరావు,దాసరి వెంకటశివరావు,మన్యం నాగరాజు,దాసరి సాయి,

# కొల్లూరులో నేడు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక



**బాపట్ల.మే 28,ప్రభాత వార్తా ప్రతినిధి :** ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, వేమూరు నియోజకవర్గ స్థాయి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక శుక్రవారం (నేడు) కొల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరగనుందన్నారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.అధికారులందరూ హాజరు కావాలన్నారు.వేమూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని శాఖల మండల, డివిజన్, మరియు జిల్లా స్థాయి అధికారులు ఈ ప్రత్యేక కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అర్జీలను సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఫిర్యాదుల స్థితిగతులను తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా కూడా అర్జీలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# బాపట్ల పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**బాపట్ల.మే 28, ప్రభాత వార్తా ప్రతినిధి:** తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదలతో ఎన్టీఆర్ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ఎదిగారన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే ప్రభంజనం సృష్టించి ముఖ్యమంత్రి అయ్యారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. నిరుపేదల కోసం విప్లవాత్మక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా, పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు మండల వ్యవస్థను తెచ్చిన ఘనత ఆయనదేనన్నారు. మహిళా సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ జి. నారాయణ, ఆర్ఐ ప్రదీప్, ఆర్ఎస్ఐ సుధాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.



# బాపట్ల నియోజకవర్గంలో మిన్నంటిన డిజిటల్ మహానాడు సంబరాలు!

**బాపట్ల.మే28. ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి జయంతి వేడుకలను పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఖిడిజిటల్ మహానాడుఖి వేడుకలు రెండో రోజు గురువారం కూడా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో



నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. కార్యకర్తలు, నాయకుల భారీ హాజరు నడుమ నియోజకవర్గంలోని పలు ప్రధాన కేంద్రాలలో డిజిటల్ స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బాపట్ల పట్టణంలోని వి కన్వెన్షన్ హాల్ఖి తో పాటు బాపట్ల మండలం వెదుళ్ళపల్లి, కర్లపాలెం మండలం పెద గొల్లపాలెం గ్రామంలోని కళ్యాణ మండపం, మరియు కర్లపాలెం పెద్దింటమ్మ దేవాలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపాలలో ఈ కార్యక్రమాలు జనసందోహం నడుమ దిగ్విజయంగా సాగాయి.

**ఎన్టీఆర్ కు ఘన నివాళులు శ్రేణుల్లో ఉత్సాహం**

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన యుగపురుషుడు నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రేణులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ హై అంటూ తమ్ముళ్లు చేసిన నినాదాలతో సభా ప్రాంగణాలు మారుమోగాయి. అనంతరం నేతలు, కార్యకర్తలతో కలిసి మహానాడు ప్రత్యక్ష ప్రసారాలను డిజిటల్ స్క్రీన్లపై వీక్షి ంచారు.

**పేద ప్రజల సంక్షేమమే టిడిపి ధ్యేయం: ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ... నిరంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపారమైన ముందుచూపు, ఐటి విజన్, అలాగే యువ నాయకుడు నారా లోకేష్ నిరంతర శ్రమతో పేద ప్రజల సంక్షేమమే పరమావధిగా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపకల్పన చేసి రాష్ట్రంలో అమలు పరుస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో బాపట్ల నియోజకవర్గం ఎప్పుడూ ముందుంటుందని, శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే పార్టీ భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండబోతోందని అన్నారు. కార్యకర్తలకు ఘన సన్మానం – ఆత్మీయ విందు పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న క్షేత్రస్థాయి కార్యకర్తలను ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా గౌరవించుకున్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలోని ఐదుగురు చొప్పున క్రియాశీలక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.

కార్యకర్తలపై చెరగని అభిమానం: మహానాడు వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భోజన విరామ సమయంలో ఒక అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. కార్యకర్తలపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు స్వయంగా వడ్డన లైన్ లోకి దిగి, కార్యకర్తలకు దగ్గరుండి భోజనాలు వడ్డించారు. ఆ తర్వాత సాధారణ కార్యకర్తలతో కలిసి నేలపై కూర్చుని ఆత్మీయంగా భోజనం చేశారు. తమ ఎమ్మెల్యే స్వయంగా వడ్డించి, తమతో కలిసి భోజనం చేయడంతో కార్యకర్తలు ఆనందబాష్పాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, తెలుగు యువత, తెలుగు మహిళా విభాగాల ప్రతినిధులు, సోషల్ మీడియా వారియర్స్ మరియు వేలాది మంది తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు వేడుకలను జయప్రదం చేశారు.

# పాత మంగళగిరిలో టీడీపీ జెండా దిమ్మ ప్రారంభం



**మంగళగిరి, మే 28, ప్రభాతవార్త :** పాత మంగళగిరి 25 వ వార్డు జీ ఆర్ స్కూల్ సెంటర్లో డిజిటల్ మహానాడు, టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి ని పురస్కరించుకొని పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం జరిగిన తెలుగుదేశం పార్టీ దిమ్మను గురువారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య హాజరై జండా దిమ్మ శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగుర వేశారు. ఎన్టీఆర్ చిత్రపటానికి చైర్మన్ నందం, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అబద్దయ్య మాట్లాడారు. టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి రోజైన మహానాడు జరుగుతున్న తరుణంలో జెండా దిమ్మ ప్రారంభోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ జెండా దిమ్మను ఏర్పాటు చేసిన మాధవరావు గౌడ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివ శేషగిరిరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, జిల్లా పద్మశాలియ సాధికారిక సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు క్రోసూరు రాజశేఖర్, ఊట్ల కనక మల్లికార్జునరావు, పాగోలు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**మంగళగిరి, మే 28, ప్రభాతవార్త :** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పెద్దవడ్లపూడి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి



తారక రామారావు 103 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చిన ప్రజానాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత, సామాన్య ప్రజల గౌరవప్రద జీవనం కోసం ఆయన అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధనకే తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.

అనంతరం క్లస్టర్-7 ఆధ్వర్యంలో వై గార్డెన్‌లో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కనపాల సాగర్, చిట్టీబొమ్మ వెంకటేశ్వరరావు, కొడవలి ఆనంద్ , గుడిమెట్ల మరియదాసు, బోయపాటి రమేష్, సందీప్,భావన బాబు, జవ్వాది మల్లేశ్వరరావు, అమీర్ బెగ్, ధర్మేంద్ర, షేక్ గబ్బర్,గోపి తదితరులు పాల్గొన్నారు

# తెనాలి పట్టణంలో వాడవాడలా ఎన్టిఆర్ జయంతి వేడుకలు



**తెనాలి మే28(ప్రభాతవార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారకరామారావు103వ జయంతి వేడుకలను ఆయన అభిమానులు,పట్టణంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఐతనగర్, లింగారావు సెంటర్లో ఎన్టిఆర్ జయంతి సందర్భంగా, ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఐతానగర్ లోని నన్నపనేని సీతారామయ్య ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మహానాడు 2026 క్లస్టర్ సమావేశంలో, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇన్చార్జులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్, తెలుగుదేశం నాయకులు నన్నపనేని సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు ఈదర పూర్ణ చంద్,కాకుమాను సత్యనారాయణ,ఆవుల చక్రవర్తి,జెట్టి రేణుక,ఆడుసుమల్లి వెంకటేశ్వరరావు, వట్టికూటి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

